**భారతీయ సర్వోన్నత న్యాయాస్థానం లో**

**క్రిమినల్ అప్పీల్ అధికార పరిధి**

**<u>క్రిమినల్ అప్పీల్ నం.1630 ఆఫ్ 2018</u>**

సరేపల్లి శ్రీనివాస్ మరియు ఇతరులు ---------------------అర్జీదారులు

వెర్సెస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ----------------------------ప్రతివాది

**<u>తీర్పు</u>**

గౌరవ న్యాయాధిపతి శ్రీ ఉదయ్ ఉమేష్ లలిత్

1. ఈ స్పెషల్ లీవ్ అప్పీల్,క్రిమినల్ అప్పీల్ నెం. 97 లవర్ 2013 లో సంయుక్త తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన 29.03.2018వ తేది తీర్పు మరియు ఉత్తర్వులకు వ్యతిరేకంగా వేయబడింది.

2. ఈ అప్పీల్ పెండింగ్ లో ఉన్న సమయంలో 04.11.2020వ తేదిన 3వ ముద్దాయి చనిపోయినట్లు పేర్కొనబడింది. అందువల్ల3వ ముద్దాయికి సంబంధించిన ప్రొసీడింగ్స్ నిలిపి వేయటమైనది.

3. నిందుతులపై ప్రాసిక్యూషన్ ప్రారంభానికి దారితీసిన ప్రాధమిక వాస్తవాలు ఉన్నత న్యాయస్తం తీర్పు లోని 1 మరియు 2 పేరాల్లో పొందుపరచబడియున్నది. సౌకర్యం కోసం ఆ భాగాన్ని మేము ఈ క్రింది విధంగా మరల పొందుపరచుచున్నాము.

i) ఒకటవ ముద్దాయి శ్రీదేవి అనే ఆవిడ భర్త (ఇకపై ఈమెను మృతురాలిగా ప్రస్తావించబడింది). 2వ, 3వ ముద్దాయిలు 1వ ముద్దాయి యొక్క తల్లిదండ్రులు మరియు

4, 5 ముద్దాయిలు మరణించిన వ్యక్తి యొక్క వివాహిత ఆడపడుచులు, పీ.డబ్ల్యు.1 మృతురాలికి తల్లి, పీ.డబ్ల్యు.2 మృతురాలి యొక్క సోదరుడు మరియు పీ.డబ్ల్యు.3 మృతురాలి కి మరియు ముద్దాయికి మధ్య తేదీ.27.05.2005న జరిగిన వివాహంలో పెద్దగా వ్యవహరించారు. వివాహ సమయంలో రూ. 2.00 లక్షల కట్నం మరియు రూ.25,000/- ఆడపడుచు కట్నం చెల్లించడం జరిగినది. ఇంతే కాకుండా మృతురాలి తల్లిదండ్రులు వెండి పళ్ళెం, వెండి గ్లాసు, వెండి వివాహ కార్డ్ ఇచ్చారు. వివాహ సమయానికి ఒకటవ ముద్దాయి గుంతకల్ లోని రైల్వేలో ఎలక్ట్రికల్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. వివాహం తర్వాత మృతురాలు ధర్మవరం గ్రామము, కొవ్వూరు మండలం, పచ్చిమ గోదావారి జిల్లాలో ఉన్న భర్తతో కాపురానికి వచ్చింది. ఒకటవ ముద్దాయి మరియు అతని భార్య ఆమె కన్నవారైన పీ.డబ్ల్యు.1 ఇంటికి మరియు 2వ మరియు 3వ ముద్దాయిల ఇంటికి మొదటి 10 రోజుల్లో వస్తు ఉండేవారు. ఆ తరవాత దాదాపు తొమ్మిది నెలల పాటు మృతురాలిని ఆమె తల్లిదండ్రుల ఇంట్లో వుంచేశారు. ఆ కాలంలో పీడబ్ల్యు.1 ఇంటికి ఒకటవ ముద్దాయి రాలేదు. వివాహానికి ముందు మృతురాలికి ఇంకొక సంబంధం వచ్చింది, ఆ సందర్భంలో రూ.4.00 లక్షలు కట్నం ఇచ్చేందుకు మృతురాలి తల్లిదండ్రులు అంగీకరించారు, అని ఆరోపించారు. అది తెలుసుకుని ఒకటవ ముద్దాయి రూ.2.00 లక్షలు డిపాజిట్ రూపంలో మృతురాలి పేరు మీద ఉందని భావించి, ఆమెను ఆ 2 లక్షలు తీసుకురమ్మని డిమాండ్ చేయడం ప్రారంబించారు. అంతే కాకుండా, మృతురాలి కుటుంబానికి రాజముండ్రిలో "శ్రీదేవి నిలయం" అనే పేరుతో ఇల్లు ఉంది. ఆమెకి ఇంటిలో వాటా వస్తుందని భావించి ముద్దాయిలు ఆ వాటాని తీసుకురమ్మని డిమాండ్ చేశారు. 1 నుండి 5 ముద్దాయిలు రూ.2.00 లక్షలు మరియు రాజమండ్రిలో "శ్రీదేవి నిలయం" లో ఇల్లు వాటా తీసుకురావాలని మృతురాలిని వేదించడం ప్రారంభించారు.

ii) రికార్డు లో వున్న సాక్ష్యం ప్రకారం పెద్దలు మరియు మృతురాలి కుటుంబ సభ్యులు నిందుతులను అభ్యర్థించినది ఏమనగా పీ.డబ్ల్యు.1 వితంతువు అయినందువల్ల అంతకు మించి ఏమి ఇచ్చే స్తితిలో లేరని మృతురాలిని తన ఇంటికి తీసుకు వెళ్ళమని ఒకటవ

ముద్దాయిని అభ్యర్థించారు. తరువాత 3 వ ముద్దాయి మృతురాలిని తమ ఇంటికి తీసుకు వెళ్ళటానికి పీ.డబ్ల్యు.1 ఇంటికి వచ్చినట్లుగా ఆ సమయంలో సారే సామాన్లు ఏర్పాటు చేసినట్లు, కానీ 3వ ముద్దాయి వాటిని వారికి గుంతకల్ లో తెచ్చి అప్పగించాలి అని డిమాండ్ చేసినట్లు ఈ విషయాన్ని పెద్దలకు కూడా తెలియజేయగా వారు పీ.డబ్ల్యు.1ని అవి తీసుకురమ్మని అడిగే బదులు 3వ ముద్దాయినే అవి తీసుకువెళ్లాల్సిందిగా కోరారు. 3వ ముద్దాయి సారే, సామానులతో పాటు మృతురాలిని గుంతకల్ లో వున్న ఇంటికి తీసుకు వెళ్ళాడు. ఇది సంఘటన జరిగిన తేదికి సుమారు ఐదు నెలల ముందు జరిగినది. 2వ ముద్దాయి కూడా 3వ ముద్దాయితో కలసి పీ.డబ్ల్యు.1 యొక్క ఇంటికి వెళ్ళినట్లుగా కనిపిస్తోంది. సాక్ష్యాధారాలు ప్రకారం 1వ ముద్దాయి గుంతకల్ లో ఇల్లు ఏర్పాటు చేసుకోగా, 2 నుండి 4వ ముద్దాయిలు గుంతకల్ కు వెళ్లారు. ఈ సందర్భంగా 2 నుండి 4 ముద్దాయిలు మృతురాలిని రూ.2.00 లక్షల నగదు మరియు భవనంలో వాటా తీసుకు రాలేదని కారణంతో కొట్టారని ఆరోపించారు. పీ.డబ్ల్యు.1 యొక్క కుమారుడు పీ.డబ్ల్యు.2 అతని పేరు శ్రీధర్. ఇతను ఒకటవ ముద్దాయి ఇంట్లో రెండు రోజులు గుంతకల్ లో ఉండి తర్వాత అతని ఇంటికి వెళ్ళిపోయాడు. మృతురాలు 1వ ముద్దాయితో ఐదు నెలలు గుంతకల్ లో నివసించింది. ఆ సమయంలో, 4వ ముద్దాయి కూడా ఆ ఇంట్లో ఉండి మృతురాలిని రూ.2.00 లక్షలు మరియు భవనంలో వాటా తీస్కురాలేదు అనే కారణంతో మృతురాలిని వేధించేవారు. ముద్దాయిలు 2,3 మరియు 5, 2 లక్షలు మరియు భవనంలో వాటా తీసుకురాలేదని మృతురాలిని ఫోన్ చేసి వేధించే వారని రికార్డులో ఆధారాలు చూపుతున్నాయి. తేది.15.08.2006 న సుమారు ఉదయం 4.30 మృతురాలి తల్లి అయిన పీ.డబ్ల్యు.1 కి రామచంద్రరావ్ అనే వ్యక్తి (విచారించని వ్యక్తి) ఫోన్ కాల్ చేసి ఆమెను మరియు ఆమె కొడుకు పీడబ్ల్యు.2 ను ధర్మవరం రమ్మని కోరడం జరిగినది. దాని ప్రకారం పి.డబ్ల్యూస్.1, 2, 8 మరియు ప్రసాద్ అనే వ్యక్తి ధర్మవరంలో ముద్దాయిల ఇంటికి వెళ్ళారు. వారు చేరుకునే సమయానికి పీ.డబ్ల్యూస్.1 నుండి 5 ముద్దాయిలు వారి ఇంటియొక్క వరండాలో కూర్చున్నారు. చిన్న గదిలో ఒక మూల నిలబడి ఉన్న భంగిమలో, ఆమె నడుమ వద్ద

ఉంచిన కర్ర సహాయంతో ఉన్నట్లు వారికి కనిపించినది. వారు తలుపు తెరిచిన తర్వాత మృతురాలు కిందపడిపోయింది. అప్పుడు ఆమె మరణించిందని మరియు ఆమె నాలుక నోటి నుండి బయటకు వచ్చింది అని కనుగొన్నారు.ముక్కు నుంచి రక్తం రావడం కూడా గమనించారు. మృతురాలికి శరీరమున ఒక జాకెట్ తప్ప చీర మరియు అడుగులంగా కూడా లేదు. మృతురాలి ప్రైవేట్ భాగాలపై మరియు ముఖంపై కూడా కాలిపోయినట్లు గాయాలు వారు గుర్తించారు. మృతురాలు ఆమెపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పి ముద్దాయిలు నటిస్తున్నారు. తక్షణమే ఆ తర్వాత, అంటే, తేది.15.08.2006న పీ.డబ్ల్యు.1,పీ.డబ్ల్యు.12- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సెక్షన్ 304-బి ఐ.పి.సి కింద నేరాన్ని సీ.ఆర్.నెం.80/2006 గా నమోదు చేసారు. నివేదిక(కంప్లైంట్) అనేది ఎక్స్.పి1, మరియు మొదటి సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్) అనేది ఎక్స్.పి8.పీ.డబ్ల్యూ.12 కొవ్వూరు ఎస్.డి.పి.ఒ కు విచారణను అప్పగించారు. ఎస్.డి.పి.ఒ., కొవ్వూరు, ఆదేశాల ప్రకారం పీ.డబ్ల్యు.12 ఒక అభ్యర్థనను పీ.డబ్ల్యు.11- మండల రెవెన్యూ అధికారి, కొవ్వూరుకు మరణించిన వ్యక్తి మృతదేహంపై విచారణను నిర్వహించడానికి అందించారు.

iii) పీ.డబ్ల్యు.13- ది ఎస్.డి.పి.ఒ., కొవ్వూరు సబ్ డివిజన్,ప్రథమ సమాచార కాపీని సేకరించిన తర్వాత నేరం జరిగిన ప్రదేశానికి అనగా., డోర్ నెం.2-2(2) ని కలిగి ధర్మవరంలో నున్న 3 వ ముద్దాయి ఇంటికి వెళ్లారు. పీ.డబ్ల్యూ.9 మరియు ఇతరుల సమక్షంలో నేరస్థలాన్ని పరిశీలించి పంచనామని తయారు చేశారు. అతను M.Os.6 నుండి 10ని నేరస్థలంలో స్వాధీనం చేసుకున్నారు. ఎక్స్.పి5 నేర పంచనామా. ఆయన నేర స్థలం స్కెచ్ ను కూడా సిద్ధం చేశారు. దానిని ఎక్స్.పి10 గా రికార్డు చేయబడింది. అతను నేర స్థలాన్ని శ్రీనివాసరావు అనే వ్యక్తి ద్వారా ఫోటో తీయడం జరిగినది. దీనిని ఎక్స్.పి9 గా నమోదు చేయబడింది. అదే రోజు మధ్యాహ్నం 1.30 నుండి 3.30 గంటల వరకు, పీ.డబ్ల్యు.11- మండలం రెవెన్యూ అధికారి, పీ.డబ్ల్యు.9 మరియు మరొకరు సమక్షంలో మరణించబడ్డ వ్యక్తి మృతదేహంపై విచారణ చేపట్టారు. ఎక్స్.పి6 అనేది విచారణ నివేదికగా గుర్తింపబడినది.

విచారణ సమయంలో, అతను పీ.డబ్ల్యూస్. 1 నుండి 3 మరియు ఇతరులును విచారించారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తరలించారు.

iv) పీ.డబ్ల్యు.10-డిప్యూటీ సివిల్ సర్జన్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, కొవ్వూరు, మృతదేహాన్ని శవపరీక్ష నిర్వహించి, ఎక్స్.పి7 శవ పరీక్ష సర్టిఫికెట్ జారీ చేసినారు. అతని ప్రకారం, మరణానికి కారణం:

"షాక్ కారణంగా కార్డియో రెస్పిరేటరీ ఫెల్యూర్ మరియు అస్ఫిక్సియాకారణంగా ఉక్కిరిబిక్కిరి చేయడం". శరీరంపై కాలిన గాయాలను కూడా గమనించాడు. శవపరీక్షలో కాలిన గాయాలు పరశీలించేను. అదే రోజు పీ.డబ్ల్యు.13 3 వ ముద్దాయి ఇంటి వద్ద 1 నుండి 5 ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. శవపరీక్ష నివేదిక అందిన తర్వాత సెక్షన్ 304-బి ని సెక్షన్-302, 498-Aమరియు201ఐపిసి కి మార్చబడింది. అందరు సాక్షుల విచారణ పూర్తయిన తర్వాత మరియు అన్ని పత్రాలను సేకరించిన తర్వాత, పీడబ్ల్యు.13 చార్జి షీట్ ను 2వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్స్, కొవ్వూరులో దాఖలు చేశారు. ఈ కేసును సి.ఆర్.పి.సి. లోని సెక్షన్ 209 కింద సెషన్స్ కోర్టుకు అప్పగించారు.ఇది యస్.సి.నెం.1/2007 గా నంబర్ చేయబడింది.

4. ఈ కేసుకు మద్దతుగా, ప్రాసీక్యూషన్ వారు 13 మంది సాక్షులను విచారించారు. పీ.డబ్ల్యూస్.1, 2 మరియు 3 వరకట్న వేధింపులకు సంబంధించి మరణించిన వ్యక్తికి సాక్షులుగా ఉన్నారు పీ.డబ్ల్యు.1 మృతురాలి తల్లి ప్రకారం వివాహ సమయంలో తాము నగదు రూ.2,00,000/- (రూ. రెండు లక్షలు మాత్రమే) కట్నం గాను మరియు రూ.25,000/- ఆడపడుచు కట్నంగా ఇవ్వబడింది. అంతే కాకుండా కొన్ని ఆభరణాలు మరియు ఇతర వస్తువులు కానుకగా కూడా వివాహ సమయంలో ఇవ్వబడ్డాయి. వరకట్న వేధింపుల గురించి మరియు మృతురాలి భర్త ఒకటవ ముద్దాయి చేసిన డిమాండ్లు పీ.డబ్ల్యూ.1 వాఙ్మూలంలో

వివరించారు. సాక్షిని సుదీర్ఘంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసినా పెద్దగా ఏమి ముద్దాయిలకు ఉపయోగంగా చెప్పలేదు.

5. పీ.డబ్ల్యు.2-మృతురాలి యొక్క సోదరుడు కూడ పీ.డబ్ల్యు.1-తల్లి చెప్పిన ప్రకారం పునరుద్ఘాటించాడు. వరకట్నం గురించి, మరణించిన వ్యక్తి ఎదుర్కొంటున్న వేధింపులు గురుంచి కూడా చెప్పారు. అతని క్రాస్ ఎగ్జామినేషన్ లో కూడా అతను చెప్పిన సాక్ష్యాన్ని తక్కువ చేసేలాగా ఏమి చెప్పలేదు.

6. పీడబ్ల్యు.3 3వ ముద్దాయి తోడల్లుడు కూడా ప్రాసిక్యూషన్ కేసుకు మద్దతు ఇచ్చాడు మరియు డిమాండ్లు వేధింపుల గురించి సాక్ష్యం చెప్పారు.

7. పీడబ్ల్యు.4 ఒక పొరుగువారు,తేదీ.15.08.2006, మధ్య రాత్రిలో 3వ ముద్దాయి ఇంటి నుండి అరుపులు మరియు కేకలు విన్నానని మరుసటి రోజు ఉదయం మృతురాలు కాలిన గాయాలతో చనిపోయినదని ముద్దాయిలు తెలిపారు అని చెప్పియున్నారు.

8. రికార్డులో ఉన్న వైద్య సాక్ష్యంలో మృతురాలిని ముందుగా గొంతు నులిమి చంపి, ప్రాణం పోయిన తర్వాత శరీరం కాలిన గాయాలకు లోనైంది అని స్పష్టంగా ఉంది.

9. దిగువ విచారణ జరిగే న్యాయాస్థానములో, రికార్డులో ఉన్న మెటీరీయల్ మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుంటుందని సెక్షన్.302, 498-A, 201 r/w 34భారతీయ శిక్షాస్మృతిలోని 1860 (సంక్షిప్తంగా “ఐపిసి”) కింద ఐదుగురు ముద్దాయిలను దోషులుగా నిర్ధారించాయి. యావజ్జీవ కారాగార శిక్ష సెక్షన్ 302 ఐపిసి క్రింద మరియు ఇతర సెక్షన్ల క్రింద వేరే శిక్షలు విధించింది.

10. దోషులుగా నిర్ధారించబడిన ముద్దాయిలు వేసిన అప్పీల్ లోని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం తీర్పును సర్వోన్నత న్యాయాస్థానములో సవాలు చేసి యున్నారు. ఆ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానములో భర్త, అత్తమామలపై కేసు నిరూపణ అవ్వబడిందని, మొదటి ముద్దాయి భర్తకు ఇద్దరు సోదరీమణులు ముద్దాయి ఊళ్ళో నివసించారు కాబట్టి సందేహాస్పద ప్రయోజనాలకు అర్హులు కనుక 4, 5 ముద్దాయిలు మృతురాలు చావుకు కారకులు కారని వారిని నిర్దోషులుగా ప్రకటించింది మరియు 1 నుండి 3 ముద్దాయిల శిక్షను శిక్ష కాలాన్ని దృవీకరించారు.

11. ఈ అప్పీల్ లో, శ్రీమతి గౌరి కరుణా దాస్ మొహంతి అప్పీలుదారులు తరపు న్యాయవాది మరియు Mr. మహఫుజ్ అహ్సాన్నజ్మి రాష్ట్రం తరపున న్యాయవాదిగా వ్యవహరించగ విన్నాము.

12. రికార్డులో ఉన్న సాక్ష్యం మృతురాలిని ముందుగా గొంతు నులిమి చంపి, ప్రాణం పోయింది,కానీ కాలిన గాయాలకు లోనై ప్రాణం పోయినట్లుగా మభ్యపెట్టే ప్రయత్నం చేసినట్లు స్పష్టంగా చూపిస్తుంది. పీ.డబ్ల్యూస్. 1, 2 మరియు 3 చెప్పిన సాక్ష్యం చాలా స్థిరంగా, సమర్థవంతంగా ఉంది మరియు డిమాండ్లను మాత్రమే కాకుండా వరకట్నం కు సంబంధిత వేదింపులకు మృతురాలు గురైనది స్పష్టంగా తెలుస్తుంది.

13. మా దృష్టిలో, రికార్డులో ఉన్న మొత్తం మెటీరీయల్ ని పరిగణంలోనికి తీసుకుంటే, క్రింద న్యాయ స్థానాలలో కంటే భిన్నమైన అభిప్రాయన్ని తీసుకోవడం సాధ్యము కాదు. కాబట్టి, మేము ఈ అప్పీల్ ను కొట్టివేస్తున్నాము.

14. 2వ ముద్దాయి అత్తగారికి ఆమె వైద్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బెయిల్ సౌకర్యం కల్పించడం జరిగినది.

15. కాబట్టి, మేము నిర్దేశిస్తున్నాము.

ఎ. 2వ ముద్దాయి నేటి నుండి ఏడు రోజులలోపు లొంగిపోవాలి, విఫలమైతే, ఆమె విడుదల సమయములో ఇచ్చిన బెయిల్ బాండ్లు అన్ని కొట్టివేసి ముద్దాయి నెం.2ని వెంటనే అదుపు లోనికి తీసుకుంటారు.

బి. 2వ ముద్దాయికి కొన్ని వైద్యపరమైన సమస్యలు ఉన్నందున, అతనికి అన్ని వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయవలసిందిగా మేము జైలు అధికారులను ఆదేశిస్తున్నాము.

సి. నిందుతులు వారికి విధించిన శిక్షలను అనుభవించాలి.

16. ఈ పరిశీలనతో, అప్పీల్ కొట్టివేయబడింది.

.........................................................జె.

(ఉదయ్ ఉమేష్ లలిత్)

.........................................................జె.

(ఎస్. రవీంద్ర భట్)

.........................................................జె.

(పమీడిగాంతం శ్రీ నరసింహ)

న్యూఢిల్లీ;

ఏప్రిల్ 06, 2022.